



శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్ : గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.
గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 05
సంచిక : 03

## నేపథ్యం : విశేష ప్రయత్నము
## సద్గురు శ్రీ వెంకయ్య స్వామి వారి ఆరాధన సంచిక


ఆశ్వయుజ పౌర్ణమి
అక్టోబర్ 1, 2020


| శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | శ్రీ సార్ ఈ స్పీచ్ లో శ్రీ స్వామి దివ్య లీలల లో ముంచెత్తుతూ, స్వామి మన నుండి ఆశించేది ఏమిటో వివరంగా తెలుపుతున్నారు. http://saimastersevatrust.org/Speeches/Aradana24th2007.mp3 |
|---|---|

కర్మణా మనసా వాచా - సర్వదారాధయేత్ గురుమ్ |


దీర్ఘ దండం నమస్కృత్య - నిర్లజ్జో గురు సన్నిధౌ ||


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి




సద్గురు సుబ్బరామయ్య మహారాజ్ సమాధి




సెప్టెంబర్ 13 న శ్రీ సార్ గురుపూజ సందర్భంగా "ఓం నారాయణ ఆది నారాయణ" నామస్మరణతో సద్గురు సుబ్బరామయ్య మహారాజ్ కి అభిషేకం


**చదువరులకు విజ్ఞప్తి:** ఆడియో వినుటకు అండర్లైన్ చేసి వున్న ఆ సెక్షన్ టైటిల్స్ లను క్లిక్ చేయండి.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

# సంపాదకీయం

## గురుకృప పదిలపరచుకోనే ప్రయత్నం

**ఓం**

సద్గురు అనుగ్రహంతో మనకు కష్టాలలో సహాయం, కోరిక నెరవేరిన అనుభవం కలిగిన తర్వాత మనం చేయవలసిన ప్రయత్నం ఏమిటి ? శ్రీ గురుని పట్ల మన కర్తవ్యం ఏమిటి ? అన్న అంశాలను ఈ శీర్షికలో స్మరించుకుందాము.

### గురు కృప అనుభవం అయ్యాక నిరంతరం నిలుపుకోవడానికి మనం చేయవలసిన ప్రయత్నం ఏమిటి ?

శ్రీ మాస్టారు "సాయి ప్రబోధామృతం" లో ఈ అంశాన్ని వివరంగా చర్చిస్తారు. కష్టాలు, కోరికలను ఎల్లవేళలా భగవంతుని కృపతో తీర్చుకోవడం సాధ్యమా? మనకూ, మన ఆప్తులకు ఎప్పటికీ అనారోగ్యం, కష్టాలు రాకుండా ఉండటమే సద్గురుని ఆశ్రయించడంలో ముఖ్య ఉద్దేశ్యమా? మన కర్మ ఫలితాన్ని మనం అనుభవించటం నుంచి తప్పుకోడానికి సద్గురువుని ఆశ్రయించడం సబబేనా ? మొదలగున ప్రశ్నలన్నింటినీ ప్రస్తావించి, సద్గురుని ఆశ్రయించడం కష్టాలు, కోరికలు తీర్చుకోవడం మాత్రం కోసమే కాదు అనే ముఖ్య విషయాన్ని విశదికరిస్తారు.

### సంస్కారాల మార్పుకై గురు కృపతో ప్రయత్నం :


ఏ చెడ్డ సంస్కారాల వల్ల అయితే ఈ కష్టాలు కలుగుతున్నాయో, ఆ చెడ్డ సంస్కారాలను వారి కృప, సాంగత్యం, స్మరణతో నిర్మూలిమ్చుకొంటూ, సద్గురుభోదల సహాయంతో మంచి సంస్కారాలను పెంపొందించుకుంటు సద్గురు తత్త్వం, భగవత్ తత్త్వం తెలుసుకోవడానికే. సంస్కారాల మార్పు తో మనలో “నేను, నేను” గా వ్యక్తమయ్యే ఆత్మ తత్వం తెలుసుకోవడానికే. అలా కాకుంటే బాబా చెప్పినట్లు “మన జీవితం పిడకల వేట మాత్రమే” అని చెబుతారు.


### కృతజ్ఞత భావం కలిగి వుండటం:

శ్రీ సార్ “వెంకయ్య స్వామి భోదామృతం” లో సద్గురువు కష్టాలు-కోరికలు వారి దివ్య శక్తి తో తీర్చటం అనే దివ్యలిలాప్రదర్శన లో ఉద్దేశమేమిటి ? అని అడిగి వారు మన నుండి ఆశించేది “కృతజ్ఞతాభావం, కృతజ్ఞతా భావంతో వారి బోధనలు ఆచరించడమే” అని చెబుతారు.


ఉదా: తిక్కవరపు గ్రామస్తుడు మూత్రంలో వీర్యం పోయి బలహీనమయి శ్రీ స్వామి వారి దగ్గరికి వస్తే, శ్రీ స్వామి సమాధి దర్శనంతోనే వ్యాధి నివారిస్తారు. ఇంటికి వెళ్ళి తన పనిలో నిమగ్నమై, రోజుశ్రీ స్వామివారికి దండం కూడా పెట్టడు. మరల కొద్దిరోజుల్లోనే అతని వ్యాధి తిరగబెడుతుంది. మరల స్వామివారి దర్శనం చేసుకొన్నా నివారణ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

కాకపోవడంతో శ్రీ సార్ ను సలహా అడుగుతాడు. శ్రీ సార్ "ప్రక్క మనిషికి చేసే చిన్న మేలుకే కృతజ్ఞత ఆశించే మనం, శ్రీస్వామివారు అంత సులభంగా అంతటి కష్టనివారణ చేస్తే కనీసం కృతజ్ఞతతో రోజు కడ్డీ వెలిగించి దండం పెట్ట లేకుంటే ఎలాగా ?" అని అడుగుతారు. రోజూ నిర్ణీతకాలంలో వారిని స్మరిస్తూ, తోటి వారిలో స్వామి ని గుర్తించి వీలైన సేవ చేయమని చెబుతారు. అలా చేస్తే అతని వ్యాధి నివారణ అవుతుంది.

**ధర్మాచరణ - నైతిక పరివర్తన:**

శ్రీ సార్ ఒక స్పీచ్ లో స్వామి దివ్యలీలల ద్వారా భక్తరక్షణ చేయడంలో ఉద్దేశ్యం ఏమిటి ? ఆయన మన నుంచి ఆశించేది ఏమిటి ? అన్న ప్రశ్నకు సమాధానంగా "సత్యం, ధర్మం తప్పకుండా ఉండడమే. నిర్భయంగా ధర్మాచరణ చేయడమే" అని చెబుతారు. "శ్రీ మాస్టారి భోధామృతం" లో దీనిని విశదీకరిస్తారు. ఉదా: శ్రీ మాస్టారి గారి వల్ల ఎంతో మేలు పొందిన రైతు కష్టంలో మరలా శ్రీ మాస్టర్ వద్ద కొచ్చి, తన కొరకు ప్రార్థించండి అంటే మాస్టారు పలకరు. కారణం అడిగిన శ్రీ సార్ తో "సుబ్బరామయ్యా ఇతడు నాసిరకం ధాన్యం అమ్మడం మానాడా? మారాలనే ఆలోచన కుడా లేదు" అంటారు. నైతిక పరివర్తన లేకుంటే శ్రీ సాయికృప నిష్ప్రయోజనమే అని

తెలుపుతారు. వారు ఆశించేది మనలో నైతికపరివర్తన అని తెలుపుతున్నారు.

### సద్గురు బోధ-ఆజ్ఞలను పాటించడం:

శ్రీ సార్ "శ్రీ సాయి, స్వామి వంటి మహాత్ములను మన అండగా భావించి, ఆ గుర్తు తో ధర్మమార్గంలో వ్యవహరిస్తుంటే వారి సంపూర్ణ రక్షణ ఉంటుంది" అని చెబుతారు. మనం ఇహ పరాల గురించి చింతించనవసరం లేదని చెబుతారు. సద్గురు కృప అనుభవం కలిగాక, సద్గురు బోధ-ఆజ్ఞలను పాటించడమే కావలసింది అని చెబుతారు.

### శ్రీ సార్ ఆచరణ ద్వారా బోధ:

గురు కృప అనుభవం అయ్యాక వారి కృపను ఏ రీతి నిలుపుకోవాలో శ్రీ సార్ స్వామివారిని ఆశ్రయించిన విధానం- సార్ ఆచరణ మనకు మార్గదర్శకం.

1. శ్రీ మాస్టార్ సలహానుసరించి కాలము- మనస్సు సమర్పించారు. రోజూ 6-9 గంటల వరకు కేటాయిస్తే ఖచ్చితంగా ఐదు నిమిషాల ముందే వచ్చి, ఆ సమయంలో మరే వ్యాపకాలు లేకుండా స్వామికి మూడు సంవత్సరాలు ఆ సమయం అర్పించారు. దానికి విశేష అనుగ్రహం గా కాలగతి తెలియని దివ్యానుభూతి స్వామి ప్రసాదించారు. **కాలము-మనస్సు ప్రతినిత్యం సమర్పించాలనేది సద్గురునితో అనుబంధం నిలుపుకోవడానికి కావలసిన ముఖ్య ఆచరణ భోధిస్తున్నారు** అని మనం గుర్తించాలి.

2. శ్రీ సార్ కు స్వామి కృప అనుభవమయ్యాక శ్రీ మాస్టార్ “**స్వామి సన్నిధిలో సాధ్యమైనంత గడిపితే మన చెడు సంస్కారాలు-మన ప్రమేయం లేకనే నిర్మూలనమౌతాయి”** అని చెప్పిన నుండి స్వామి సన్నిధిలో సాధ్యమైనంత సమయం గడపడం గురుకృప నిలుపుకొనుటకు ఉత్తమ సాధనమని శ్రీ సార్ ఆచరణ బోధిస్తోంది.

3. శ్రీ సార్ తన ఇష్టాయిష్టాలకు ప్రాధాన్యం ఇవ్వక స్వామి సేవలో తరించారు. గొలగమూడి నివాసము, కోనేరు దాటితే గాడిదతో సమానం, ఆహార నియమములు మొదలగున శ్రీ స్వామి సూచనలను తన ఇష్టాయిష్టాలకు, తనవారి **ఇష్టాయిష్టాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా** పాటించారు. **కఠోర నియమాలతో పాలనతో స్వామి ఆదేశాలను పాటిస్తూ** గురువు కృప-ఆదేశం విలువ ఎంతటిదో అనుభవం పొందడమే కాక మన అందరికీ తెలియపరిచారు.

4. **గురుకృప పొందకుండా చేసే బలహీనతలను గుర్తించి, గురుకృపతో వాటిని నివారించుకునే ప్రయత్నం ఎలా సాగించాలో శ్రీ సార్ ఆచరణతో తెలిపారు.** పరవిమర్శ, జిహ్వ చాపల్యం మొదలగు వాటిని శ్రీ స్వామి ఎలా ఎరుక పరచారో, పశ్చాత్తాప ప్రాయశ్చిత్తాల తో స్వామిని ఎలా మెప్పించాలో శ్రీ సార్ తన ఆచరణ ద్వారా తెలిపారు. వివరణ గురు స్తుతి లో చూడవచ్చు.

మామిడి పూత గా రాలి పోకుండా గురుకృప నిలుపుకోవడానికి ఇది ముఖ్య సాధనమని శ్రీ సార్ సూచన.

5. **నిత్యము పూజలో కన్నీటితో స్వామికి తన చాపల్యాన్ని గూర్చి విన్నవించుకునే వారు**. ఆర్తితో, దగ్ధ హృదయం తో స్వామి కృపను స్మరించుకునే వారు. **స్వామి మనకు ప్రసాదించిన దివ్య అనుభవాలను స్మరించి గురు స్తుతి తో పునీతులు అయ్యేవారు. ఆనంద భాష్పాలు రాల్చేవారు.** ఈ విధంగా పూజ చేసి స్వామిని మెప్పించడమేగాక, పరిసరాలను మైమరచి, మైమరపించే వారు. ఈ రీతి పూజ చేసుకోమని, గురుస్తుతి చేసుకోమని హెచ్చరిస్తున్నారు. కన్నీటితో వారికి విన్నవించుకోవడం చాపల్యాల నుండి బయటపడే మార్గం అని తెలుపుతున్నారు.

6. **గురుసేవ గా అన్ని రూపాలలో ఉన్న శ్రీ స్వామిని గుర్తిస్తూ తన కాలం అంతటినీ అన్ని జీవులలోని స్వామి సేవకు వినియోగించారు**. అన్ని జీవులలో శ్రీ సాయి సేవకు సాయి మాస్టర్ నిలయం నిర్మాణం ద్వారా భక్తులకు ఆశ్రయం కల్పించడం నుంచి వృద్ధాశ్రమం ద్వారా స్వామి సన్నిధిలో అనాధలు, వృద్ధులు తలదాచుకోడానికి చేసిన నిర్మాణం వరకూ జీవితపర్యంతం అన్ని జీవులలో వెంకయ్య స్వామిని గుర్తిస్తూ, సేవిస్తూ జీవించి సంపూర్ణ శరణాగతి ఎలా పొందాలో తెలుపుతున్నారు.

ఈ రీతి గురుకృప అనుభవమయ్యాక “శరీరం, ఇంద్రియం, ప్రాణం..” అన్న విధంగా సేవించి సర్వవ్యాపి అయిన గురువుకు సంపూర్ణ శరణాగతి ఎలా ఆచరించాలో చూపి శ్రీ గురుని తత్వంలో మమేకం అయ్యారు. శ్రీ మాస్టారు మాస్టారి ప్రవచనాలలో చెప్పిన రీతి “గురుని తను, మన, ధనాలతో సేవిస్తే భగవత్తత్వం అవగతమై, నిత్యానిత్య వివేకం కలుగుతుంది” అన్నది ఆచరణ ద్వారా బోధపరిచారు. గురుసేవలో జీవనం- సంస్కారాల మార్పుకు ప్రయత్నం గురుకృప నిలుపుకునే సాధనాలుగా బోధిస్తూ, సంపూర్ణ శరణాగతి తో జీవించదమే తరుగులేని తృప్తి శాంతులకు మార్గం అని తెలుపుతున్నారు. మనందరినీ ఇట్టి దివ్య మార్గంలో నడప మని ప్రార్థిస్తూ

---సాయి

# భక్తుల అనుభవాలు

## సాయి శివ అనుభవం:

**ఓం సన్మాత్రాయ నమః**

సుబ్బరామయ్య సారు చాలా సందర్భాలలో మనకి డైరెక్ట్ గా చెబితే మనం బాధ పడతామని, ఇన్ఫీరియారిటీ ఫీల్ అవుతామన్న సందర్భాలలో ఆ విషయాన్ని తన మీద పెట్టుకుని చెప్పుకోవడం చెప్పటం కానీ వేరే వారిని

వారు చేసే తప్పులు ఎంచుతున్నట్టు చెప్పేవారు కానీ ఎవరికైతే ఆ మాటలు ఉద్దేశించారో వారికి సరిగ్గా హెచ్చరిస్తున్నట్లు చేసేవారు. చూడటానికి సార్ ఇతరులను ఎందుకు ఇలా విమర్శిస్తున్నారని ఉంటుంది కానీ ఎవరికీ ఆ విషయం చెప్పదలుచుకున్నారో వారికి మాత్రం సూటిగా అర్థం అయ్యేది. వారం వారం గొలగమూడి వెళుతున్నప్పుడు జరిగిన ఒక సన్నివేశం. సామాన్యంగా ఆ వారంలో చేసిన వాటిలో తప్పులు, పొరపాట్లు గుర్తించేటట్లు చేసి ఏమి చేసుకోవాలో సార్ సత్సంగం ద్వారా లేదా మామూలుగా మాట్లాడుతూ కూడా చెప్పేవారు. ఒకసారి రవి అన్నయ్య, సాయి శివ బెంగుళూరు ఐఐఎస్సి హాస్టల్ రూమ్ లో కూర్చుని అంతకుముందు చేసినవి, చిన్నప్పుడు ఎలా ఉన్నారు మొదలైన పాత విషయాలను గుర్తు చేసుకోవడంలో కాలం వ్యర్థం చేశారు. ఆ విషయం వారు సరదాగా చెప్పుకున్నారు కానీ అది తప్పు అని వారికి తట్టలేదు. తర్వాత గొలగమూడికి వెళ్ళినప్పుడు సాయిమాస్టర్ నిలయంకి నడిచి వస్తుంటే సార్ సడెన్ గా ఆగి కొంచెం వెనక్కి వచ్చి ఒకరిని చూపిస్తూ ముందుకు నడుస్తూ ఇలా చెప్పారు. "ఎప్పుడు అక్కర్లేని న్యూస్ పేపర్ చదువుతూ ఉండటం,

లేదంటే ఎప్పుడూ చిన్నప్పుడు జరిగినవి గుర్తుతెచ్చుకుంటూ ఊసుపోని కబుర్లు చెప్పటం" చేస్తూ ఉంటారు. దానివలన ఎవరికి ఏమి ఉపయోగముంది. "వెంకయ్య స్వామి దగ్గర ఉండి కూడా చేసే పని ఏమంటే అలా చిన్నప్పటివి తలుచుకుంటూ అక్కరలేని సంభాషణల్లో కాలాన్ని వ్యర్థం చేసుకుంటారు" అని గట్టిగా ఆయనను తిట్టినట్లు తిట్టారు. వెంటనే ఆ వారంలో చేసిన తప్పును గుర్తించేటట్లు చేశారు.

**గొర్తి రవి అనుభవం :**

**ఓం భక్తభారభృతాయ నమః**

నా పేరు గొర్తి రవి. 2007వ సం|| లో బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పనిచేస్తూ ఉండేవాడిని. ఒక సారి శని ఆదివారములలో గొలగమూడిలో ఉండడానికి తమ్ముడు సాయి శివతో శ్రీ సాయిమాష్టరు నిలయమునకు వచ్చాము. ఆ సాయి మాష్టరు నిలయమునకు ఆనుకుని మేడపైకి వెళ్ళే మెట్ల దగ్గర సుమారు 5-6 అడుగుల ఎత్తుగల ప్లాస్టిక్ వాటర్ టాంక్ ఉంది. అచటకు వచ్చిన భక్తుల అవసరములకు కావలసిన నీటిని, దగ్గరలో ఉన్న బావి నుండి మోటరు ద్వారా ఆ టాంక్ లోనికి తోడేవారు. ఆదివారం

సాయంత్రం నేను, శివ, ప్రసాద్ మరి కొంతమంది శ్రీ సుబ్బరామయ్య సార్ ఇంటి బయట సార్ దగ్గర కూర్చుని ఉన్నాము. అప్పుడు సార్, "సాయిమాష్టరు నిలయము వద్దనున్న వాటర్ టాంక్ కడిగి చాలారోజులు అయింది" అని అన్నారు. ఆ టాంకుని శుభ్రం చెయ్యడానికి అక్కడ ఉన్న అందరము సంసిద్ధత తెలియజేసాము. అప్పుడు సార్ నాతో," ఇక్కడ ఉన్న అందరిలో నువ్వు పొడుగుగా ఉన్నవు కదా! కాబట్టి నువ్వు శుభ్రం చేద్దువుగాని" అని అన్నారు. అప్పుడు అందరము ఆ టంక్ దగ్గరకు వెళ్ళాము. నేను ఉత్సాహంగా ఆ టాంక్ లోకి దిగి లోపల శుభ్రం చేసాను. సార్ అక్కడే నిలబడి పర్యవేక్షిస్తున్నారు. క్లీనింగ్ పూర్తవడంతో ఆ టాంక్ బయట ఉన్న అంచుల మీద చేతులు ఉంచి, టాంక్ లోపలనుండి ఫోర్స్‌గా పైకి లేచాను. అలా ఫోర్స్‌గా రావడంలో, ఆ టాంక్‌ని ఆనుకుని ఉన్న సాయిమాష్టర్ నిలయం యొక్క సన్-షేడ్ నా తలకు బలంగా తగిలి, బొప్పి కట్టింది. అలా జరిగిన వెంటనే సారు శ్రీ వెంకయ్యస్వామి వారి మందిరం వైపు తిరిగి, స్వామికి నమస్కారం పెట్టి, నాతో, "మరేం ఫరవాలేదు. నీ తలకు ఏదో పెద్దదెబ్బ తగలాల్సి ఉంటే, శ్రీ వెంకయ్యస్వామి వారు నీకు ఈ

చిన్న దెబ్బతో తొలగించారు" అన్నారు. కొంత సేపటికి ఆ నెప్పి తగ్గిపోయింది. ఆ రోజు రాత్రి బయలుదేరి బెంగుళూరు తిరిగి వెళ్ళిపోయాము.

కొద్ది వారాలు గడిచాయి తమ్ముడు సాయిశివ ఉపనయనం దమ్మపేటలో చేస్తున్నారు. నేను కూడా అక్కడకు వెళ్ళి ఉత్సాహంగ పనులలో పాలు పంచుకుంటున్నాను. అక్కడివారికి వంటలు చేయడం కోసం పెద్ద గిన్నెలు అవసరమయ్యాయి. వారి ఇంటిగదిలోని పైన ఉన్న సిమెంటు తో కట్టిన షేడ్ మీద ఉన్న గిన్నెలు అవసరమయ్యాయి. నేను ఒక నిచ్చెన ఎక్కి వారికి కావలసిన పాత్రలను  ఇచ్చి, క్రిందకు దిగిపోయాను. ఆ తరువాత ఆ గదిలోనే చాలా మంది కూర్చుని సరదాగా కబుర్లు చెప్పుకుంటున్నాము. ఇంతలో హఠాత్తుగా పెద్ద శబ్దమయింది. ఏమిటా అను చూస్తే పాత్రలు సద్దిన షేడ్  మీదనుండి (సుమారు 10 అడుగుల ఎత్తు ) ఒక పెద్ద గుండ్రటి బరువయిన (సుమారు 30 కిలోలు) ఇత్తడి గుండుగ పైనుండి దొర్లి, నాకు కొద్ది అంగుళముల దూరములో క్రింద పడినది. నేను అంతకు ముందు గిన్నెలు సర్దినపుడు అవి సరిగా బేలెన్స్ అవ్వకపోవడం వలన కొద్దిసేపటికే

దొర్లుతో క్రింద పడింది. నేను ఒకవేళ కొద్ది అంగుళములు అటుగా కూర్చుని ఉంటే, ఆ గుండుగ నేరుగా నా తలపై పడి, నా తల అక్కడికక్కడే పగిలి ఉండేది! ఈ సంఘటన జరిగిన వెంటనే, కేవలం స్వామివారి అనుగ్రహం వలన, కొద్ది వారాల ముందు గొలగమూడిలో జరిగిన ఇంతకు ముందు వివరించిన సంఘటన స్ఫురణకు వచ్చింది. టాంక్ క్లీన్‌చేసి బయటకు వస్తుండగా సన్-షేడ్ తగిలి నాకు బొప్పి కట్టినప్పుడు, శ్రీ సుబ్బరామయ్య సార్ వెంటనే వెంకయ్య స్వామి వారికి నమస్కరించి, నాతో, "నీకు ఎంతో పెద్ద దెబ్బ తగలవలసి ఉంటే స్వామివారు ఈ చిన్న దెబ్బతో ఆ కర్మను తొలగించారు" అన్న మాటలు గుర్తుకు వచ్చాయి.

భవిష్యత్తులో ఎటువంటి ఆపదలు రాబోతున్నాయో మనలాంటి వారికి ఎంత మాత్రము తెలియదు. మనపై అపారమైన ప్రేమ, కారుణ్యములతో మహనీయులు తమ వద్దకు వచ్చేవారిని అట్టి ఆపదలను - గొడ్డలి దెబ్బ అంతటి తీవ్రత అనుభవించవలసినవి - గోరు గీసుకున్నంత సులభంగా తొలగించడం ఎంతటి అదృష్టమో! అలా తొలగించడమే గాకుండా, వారి కృప వలన అలా తొలగబోతున్నది అని చెప్పడం, అట్టి సంఘటన జరిగిన

క్షణములోనే, వారి కృపవలన మాత్రమే మనము రక్షింపబడ్డాము అని మన మనసులో స్ఫురింపజేయడము ఇంకెంత అదృష్టమో! ఆవిధంగా సద్గురువుపట్ల కృతజ్ఞతను మరింతగా నిలుపుకునేందుకు ఆసరాగా నిలబడిన మహనీయులయిన శ్రీ సుబ్బరామయ్య సార్ గారి పాదపద్మములకు హృదయ పూర్వకముగా నమస్కరించుచున్నాను.

## సత్సంగ ప్రసాదినే నమః

శ్రీ సుబ్బరామయ్య సార్ దగ్గరకు వచ్చే అనేకమంది మధ్య, ఆ వ్యక్తుల విశేష ప్రయత్నం లేకుండానే, స్వామివారి (లేక సార్) అనుగ్రహం వలన, ఎంతో చక్కటి అనుబంధం ఏర్పడింది. ఇలా గురు బంధువులందరిని ఒక బృందంగా చేసి, అందరూ కలసి సత్సంగాలు, సత్కాలక్షేపం, సేవ చేసుకునేటట్లుగా చేయడం స్వామి (సార్) ప్రసాదించిన అదృష్టము. ఎవరికి వారుగా అన్ని సమయాలలో స్వామి చింతన, సేవ చేసుకోవడం చాలా కష్టం. అలా చింతన, సేవ చేసుకునే ఆసక్తి ఉన్నవారందరూ ఒకచోట కూడడం ఇంకా కష్టం. అలా కలిసి సేవ, చింతన చేసుకోగలిగితే, ఒక్కొక్కరూ విడివిడిగా ఉండి చేసుకుని దానికంటే ఎన్నోరెట్లు ఎక్కువుగా

సేవ, చింతన చేసుకోగలుగుతాము అన్నది అందరి అనుభవము. సార్ మా అందరికీ అటువంటి అదృష్టమును కలుగజేసినందుకు కృతజ్ఞతోపాటు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేటట్లు చేయమని వారినే హృదయపూర్వకముగా ప్రార్థించుకుందాము.

## బట్టు శ్రీరామకృష్ణ అనుభవాలు:

### ఓం శ్రీ సద్గురు పరబ్రహ్మణే నమః


ఈ కరోనా టైములో మా మేడ మీద గదిలో అద్దెకి ఉండే బాచిలర్ కుర్రవాళ్ళు ఊరికి వెళ్ళటం వల్లనూ, స్కూళ్ళు తెరవకపోవటం వల్లనూ, ప్రతిరోజూ సాయంకాలం మా 5 సం|| పాప లక్ష్మశ్రీ ని మేడ మీద ఆడించడం అలవాటు అయింది. ఆటలో భాగంగా రోజూ ఆ గది పైన ఉన్ వాటర్ ట్యాంక్ కోసం వేసిన ఇనుప నిచ్చెన ఎక్కటం దిగటం నేర్చుకుంది. ఆ నిచ్చెన కి handrails లేకపోవటం వల్ల జాగ్రత్తగా ఉండే వాళ్ళం. కానీ జులై 31వ తేదీ, శుక్రవారం నాడు వాటర్ ట్యాంక్ మీదకి ఎక్కి తిరిగి దిగేటప్పుడు, 2 మెట్లు దిగగానే చేయి పట్టుతప్పి, దాదాపు 9-10 అడుగుల ఎత్తు నుండి "ధబ్"మని పెద్ద శబ్దంతో నిచ్చెన మీద నుండి కింద పడ్డది. ఆ శబ్దానికి ప్రక్క


మేడ మీద ఉన్నవాళ్ళు కూడా గాభరాగా ఏమైంది అని అడిగారు. అప్పటికి ఇంకా వాటర్ ట్యాంక్ పైన నే ఉన్న నేను గబగబా దిగి చూసే సరికి బోర్లా పడడం వల్ల నుదుటి మీద దెబ్బ తగిలిందని ఏడుస్తోంది. నుదుటి మీద బొప్పి కడుతుందేమో, ఒళ్ళు అదరటం వల్ల జ్వరం వస్తుందేమో, లోపల ఇంకా ఏమైనా fractures అయ్యాయేమో, ఈ కరోనా టైములో ఏ హాస్పిటల్ కి వెళ్లినా risk కదా అని పరిపరి విధాలుగా ఆలోచిస్తున్నాము. కానీ, SIR దయ వల్ల బొప్పి కాదు కదా, కనీసం చిన్న గీత కూడా పడకుండా, ఏ జ్వరం లాంటివి రాకుండా రక్షించబడ్డాము. నిజానికి ఆ నిచ్చెన పక్కనే ఉన్న సిమెంట్ రాళ్ళ పై పడకుండా ఉండటం కూడా SIR కృపే.

అలాగే మరుసటి వారం, ఆగష్టు 4వ తేదీన, మా 13 సం|| అబ్బాయి సాయిషణ్ముఖ్ ని కూడా రక్షించారు. వాడు మా ఇంటర్నెట్ కేబుల్ మీద ఒరిగిన చెట్టు కొమ్మని తొలగించే క్రమంలో పిట్టగోడ మీద ఎక్కినప్పుడు ఆ కొమ్మ బరువుకి విసురుగా లాగివేయబడి, పదునైన రాళ్ళూ రప్పలతో నిండి ఉన్న ప్రక్క స్థలంలో పడినా కూడా ఎటువంటి దెబ్బ తగలలేదు.


నాకు ఎప్పుడన్నా నిద్ర పట్టకపోతే relaxation music లాంటివి వింటూ నిద్ర కోసం ప్రయత్నించే వాడిని. “శ్రమతో సేవ - సేవతో కైవల్యం: సెప్టెంబరు నెల eMagazine” లో సాయి సుబ్రహ్మణ్యం అనుభవాలు చదువుతుంటే, అందులో SIR "పడుకుని సమాధి మందిరం లో శ్రీ స్వామి వారిని గాని, స్వామి భౌతికమైన రూపాన్ని గానీ చూస్తూ ఉంటే అలానే హాయిగా నిద్రలోకి జారుకుంటాను" అని చెప్పటం నన్ను ఆకర్షించింది. సెప్టెంబరు 2వ తేదీ రాత్రి నేను కూడా అలానే SIR భౌతిక రూపాన్ని ధ్యానించటం మొదలు పెట్టగానే వెంటనే హాయిగా నిద్ర పట్టింది. అంతే కాక ఆ రోజు స్వప్నంలో సార్ దర్శనం, స్పర్శనం ఇచ్చి అనుగ్రహించారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ఢగ్గాస్వామి



## 21-01-1999 న శ్రీమతి భవాని గారికి : సంతోషానికి మార్గం - కష్టాలను ప్రసాదంగా స్వీకరించగలిగటం.

గొలగమూడి

21-01-1999

పూజ్యగురుబంధువు శ్రీమతి భవాని గారికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా కలుగవలెనని ప్రార్థిస్తూ పెసల సుబ్బరామయ్య వ్రాయడం.

మాష్టారు "**మాయ తనకై తానే ఎవ్వరినీ తనను అతిక్రమించ నివ్వదు. మనమే మన ప్రత్యేక ప్రయత్నంతో మాయను అతిక్రమించాలి**", అని శెలవిచ్చారు. మాయను అతిక్రమించ నంతవరకూ మీకు దు:ఖం తప్పదు. **మాయను అతిక్రమించే ప్రయత్నమే భక్తి, సాధన.** దానిని మనకు శ్రీ మాష్టరు గారు అనుగ్రహించాలని రకరకాల కష్టాలు పెడుతుంటారు. ఆ కష్టాలను తట్టుకోలేక భగవంతుడు మనకు ఏమీ చేయలేదనుకుంటాము. భక్తిని నేర్చుకోమని మనకు ట్రైనింగ్ ఇవ్వడంలో ప్రథమ సూత్రం కష్టాలు. వాటిని **(కష్టాలను) కష్టాలుగా గాకుండా, వారి ప్రసాదంగా స్వీకరించ గలిగితే ఎంత సంతోషంగా ఉంటుందో చెప్పలేను**. అసలు మనం ఏమీ చేయలేము.

అంతా ఆయనే చేస్తున్నాడు. ఆయన ఆడించే నాటకరంగంలో ఒక పాత్ర ఇచ్చి మనలను ఆడమన్నాడు - అని గుర్తెరిగి నడుచుకుంటే దు:ఖమే లేదు. అలాగాకుంటే మనం కొన్ని ఊహించుకొని అలా జీవించాలనుకొని ప్రయత్నిస్తే అంతా దు:ఖమయమే అవుతుంది. అన్నీ ఉండి, భర్త దగ్గరే ఉండి, కార్లలో తిరిగే వారికి **ఎంత దు:ఖం హృదయంలో ఉంటుందో** ఎప్పుడైనా ఊహించారా?  అందరికీ అలా ఉండదు. చాలా మందికి ఉంటుంది ఎందుకు?

**తీరని కోరికలే కారణం**. ఉదాహరణకు: భర్తపై అనుమానం, ఆ పైన ఇద్దరికీ తగాదా.  కొందరికి స్నేహితులు మోసం చేసినందున బాధ. ఢిల్లీలో ఒకరికి ఒక ఇండ్ల ప్లాటు ఉంది. వాళ్ళు బాడుగ ఇంట్లో ఎక్కడో ఉన్నారు. ఆ ఇండ్ల ప్లాటును ఒక దుండగుడు ఎవరో ఒకరికి నాదేనని చెప్పి అమ్మేశాడు. కొన్నవాడు ఇల్లు సగం కట్టినాక అసలు వాళ్ళకు తెలిసి వచ్చి అడిగితే, 20 రోజులలో మీకు డబ్బు ఇస్తాను. ఇప్పుడు stay తెచ్చి పని ఆపవద్దు అని బతిమాలి వారంలో slab వేసి మరొకరికి అమ్మి వెళ్ళిపోయాడు. 20 రోజుల తర్వాత వచ్చి చూస్తే మనుషులు మారారు. ఇప్పుడు కోర్టుకు పోయారు. కోర్టులో 3 సంవత్సరముల నుండి కేసు నడుస్తుంది. వీళ్ళ మనసుకు అంతా ఇంతా చికాకు కాదు. ప్లాటు ఖరీదు 10 లక్షల రూపాయలు, చూస్తూ

పోగొట్టుకోలేరు. ఇలాంటి బాధలు ఎన్నో. **అన్నింటికీ ఒకటే వైద్యం. సాయి మాష్టరు గారికి వప్పచెప్పి నిశ్చింతగా ఉండగలగడం.** ఎలా ఉండగలగడం? భవిష్యత్తులో మనగతి ఎలా? మన పిల్లల గతి ఎలా ఆనే చింత లేకుంటే నిశ్చింతగా ఉండగలము. **అంతా చేసేది ఆయనైతే, మనం వేషగాళ్ళము మాత్రమేనని గుర్తిస్తే చింతేలేదు.**

ఆశీస్సులతో

పె.సుబ్బరామయ్య



--------- సద్గురు దేవా శరణం శరణం ---------


2002 లో సాయి సుబ్రహ్మణ్యంకి: చెడ్డ లక్షణాలు పోగొట్టుకోవటానికి ప్రయత్నం ఏమి, ఎలా చేయాలో శ్రీ సార్ సందేశం

గొలగమూడి

Dear Sai!

"ఒక్క చెడ్డ లక్షణం మిగిలి ఉన్నా మిగిలిన అన్నింటినీ ప్రజ్వలింప చేస్తుందని, వాటిని తొలగించు కోవటానికి చేసే ప్రయత్నం దానికి అడుగడుగునా ఆయన సహకారం అలా అలా ఇంకా ఉద్భృతం కావటం ఎందుకు సాధ్యం కావటం లేదు ?" అని వ్రాశావు.




**నిత్యం శరీర వ్యాయామం అవసరం.** అవసరమంటే పహిల్వానులా కసరత్తు వంటిదని తలచకు. సూర్య నమస్కారాల వంటివి తప్పనిసరిగా ఉండాలి. మాస్టారు చేయలేదు అని చెప్పవద్దు. వారు సాయి వద్ద సమాధి స్థితి పొందక ముందు వ్యాయామం చేసారు. Ph.D. వారికి చక్కగా వివరించే కుశలత లేదు.  అవసరం అని మాత్రం గట్టిగా చెప్పగలను. అది అనుభవం నేర్పిన పాఠం.

Job నుండి 6.30 గంటలకు వస్తే తిరిగి 9 గంటల వరకు గుడి, Mess, సరుకులు, **ఏదో తిరుగుతూ 2½ గంటలూ పాడు చేసు కోవడమేనా?**

**మన కళ్ళ గుండా, చెవుల గుండా, స్పర్శ ద్వారా, శ్వాస ద్వారా ఎంత లౌకికం మనకు చుట్టుకుంటుందో బాగా యోచించు.** నిన్నునీవు సంఘంలోని ఇతరులతో పోల్చుకుంటే ఇక ఎప్పటికైనా వాళ్ళ లౌకిక స్థాయి నుండి బయట పడలేవు. సరుకులు మనిషి ద్వారా తెప్పించుకుని **నీ వంట నీవు తిను. సర్వం సమకూడుతుంది.** కొత్త రకం Instrument వచ్చింది. అన్నం, కూర రెండు గిన్నెలలో పెట్టి తగిన నీళ్ళు పోసి స్విచ్ వేసి వదిలేస్తే ఉడకగానే అదే auto systesm ప్రకారం ఆరిపోతుంది. మరొక బటన్ on అయి కొద్ది పాటి వేడి ఉండి, మనం ఎప్పుడు తిన్నా వేడిగా ఉంటుంది. **రుచులు పాకాలుగా తినడం తగదు. శరీరానికి శక్తే కానీ, రుచికి తినరాదు. Food**

**విషయం జాగ్రత్త. అప్పుడు మన సాధన ఉద్ధృతం అవుతుంది. Practical గా చేసి చూడు.**

ఇంద్రియాణాంహి చరతాం యన్మనోను విధీయతే

తదస్య హరతి ప్రజ్ఞాం వాయుర్నవ మివాంబసి

అన్నారు గీతలో. ఇంద్రియములలో చరించు మనస్సు యొక్క ప్రజ్ఞ హరించబడును. ఎలాగు? పడవ యొక్క వేగము గాలి చేత హరింప బడినట్లు.

మామిడి పండు మానేస్తాను. స్వీటు మానేస్తాను అని లోపల చివుక్కు మంటూ వదలటం కాదు. **ఆకలికి మందుగా భగవంతుడు ఇచ్చింది ఆయన ప్రసాదంగా తినాలి.**

**ఆహారానికి హృదయపూర్వకంగా నమస్కరించి ఎన్నో జీవుల కృషి ఫలితంగా సమకూర్చావు. ఆ జీవులన్నీ తమరే. మరి నీకు ఋణపడకుండా ఏమి చేసి ఋణ విముక్తుడనవ్వాలో అలా నడిపించు అని ఏమి తిన్నా తాగినా ప్రార్థిస్తుండు. దిల్ కే బాత్ గా వుండాలి దిమాక్ కే బాత్ గా వుండ రాదు.**

**సత్సంగం మన ఉన్నతి కొరకే. ఇతరులను బాగు చేసేందుకు కాదు** అనే లోపల ఎరుకతో ఇతరులకు చెప్పడం తప్పు కాదు. ఆయన పంపిన వారికే చెబుతాము.

"వ్యామోహాల వల్ల నిర్దుష్టమైన ఆచరణ లేకుండా పోతుంది ?" అన్నావు.

**ముందు ఆశయం గట్టిగా నిర్ణయించుకోవాలి. లౌకికంగా లక్షలు గడించి అనుభవించడమా! లేక ఆత్మ శాంతి, తృప్తి, ఆనందమా మనకు కావలసినది** అనేది నిర్ణయించుకొని తక్కిన వ్యామోహాలన్ని మన మార్గంలోని ముండ్ల కంపలని గుర్తించి దూరంగా తొలగించుకుంటూ జాగ్రత్తగా పోవాలి. దానినే వివేకము, వైరాగ్యము అన్నారు. వివేక, వైరాగ్యాలే వ్యామోహాలను నిర్మూలిస్తాయి. ఇక మార్గమే లేదు. **సాయి కృప చూపినా కాని, వివేక వైరాగ్యాలు లేకుంటే ఆ కృపను నిలుపుకోలేము.** అందుకే మాస్టారు నీ జోలికి చిల్లి లేకుండా చూచుకో అన్నారు. అంటే మనలోని బలహీనతలను రూపు మాపుకో అన్నారు.

"Professor ను motivate చేయడం నా సేవలో భాగం" అనుకోకు. అది నిష్కామ కర్మ – సాయినే మన చేత అలా చేయిస్తున్నాడు అనుకో. ఎప్పుడూ ఫలితం ఆశించకూడదు. **బాబా ఇష్టం ఉంటే త్వరగా అవుతుంది. లేకుంటే మనం ఎంత ప్రయత్నించినా కాదు. ప్రయత్నం – తీవ్ర ప్రయత్నం మాత్రమే మన ప్రధమ కర్తవ్యం** అని సాగుతూ ఉండు.

ఉదయప్రార్థన పొడుగు చేయవద్దు. శ్రీ మాస్టారు వ్రాసిన ప్రార్థన majority of people కొరకు. గట్టి పట్టుతో సాగే వారికి ఒకే ఒక్క మాట చాలు. **"నిస్సహాయుడనై నీ పాదముల నాశ్రయించాను. నా సర్వ బాధ్యతలు నీవే**

**ప్రభూ. మాయ నా దరి చేరకుండా మీరే చేయాలి. మా బహిరంతరముల యందున్న మిమ్ములను అనుక్షణం గుర్తించుచూ మీ ఆజ్ఞలను తు||చ|| తప్పకుండా పాటించేటట్లు నాకు శక్తి ప్రసాదించు ప్రభూ**" అని క్లుప్తంగా చెప్పుకో. హృదయపూర్వకంగా చెప్పు. ఆ ప్రార్ధనలో నీ సాధనలో వచ్చే ఇబ్బందులు, doubtలు అన్నీ వారికి విన్నవించుకో. అది living ప్రార్థన. అంతే కానీ ఉదయ ప్రార్థన అంతా stereo type లో చెప్పుకున్నందుకు లాభం ఏమిటి ? Paracetamol, Paracetamol అని ఎన్ని మార్లు అనుకున్నా జ్వరం తగ్గదు కదా!

జీవితలక్ష్యం ఏర్పరచుకోవటంలో పూర్వ జన్మ సాధన, ఈ జన్మలో పూర్వం చేసిన సాధన బాగా పని చేస్తాయి. సాయి సర్వ సమర్ధుడు – ఇది తిరుగులేని సత్యం – మనం ఒక్క అడుగు వేస్తే వారు పది అడుగులు మనవైపు వేస్తారు. ఒక్క అడుగు వేసే హక్కు మన కిచ్చారు. మనం ఎటు అడుగు వేస్తే అటు తాను 10 అడుగులు వేస్తారు. జీవిత లక్ష్యం ఎంచుకునే స్వేచ్ఛ మనకే ఇచ్చారు. జీవిత లక్ష్యం సాధించేందుకు మన జీవిత విధానం సరి అయినదిగా ఉండాలి. ఆధ్యాత్మికత, ఆత్మానందం, తృప్తి, శాంతి అనేవి కావాలంటే మొదట మనం బానిసలుగా ఉండకూడదు. 50 వేల రూపాయలు నెలకు జీతం. రాత్రి పగలు విద్యుక్త ధర్మ నిర్వహణలో తలమునకలు అవ్వటం. ఇలాంటి జీవితానికి డబ్బు ముఖ్యం, మన స్వేచ్ఛ

అమ్ముకున్నాడు అన్నమాట. అందుకే మాస్టారు కలెక్టర్ పని బంగారు సంకెళ్ళు అని బడి పంతులు అయ్యారు. వచ్చిన ఉద్యోగం వదిలేశారు. మన టైం మన సాధనకు ఉండాలి. మన మీద పెత్తనం చలాయించేవారు ఉండకూడదు. అన్నానికి చేయి చాచకుండా ఉద్యోగం మాత్రమే కాని మన Research తోనే ప్రజా క్షేమం ఉంది అనుకోకూడదు. ఈ Research లు అన్ని లేనప్పుడు ప్రజలు సుఖ శాంతులతో లేరా?? Research లు చేసి కొత్త కొత్తవి కనుక్కొని కొత్త జబ్బులు వచ్చాయి.

**అసలు జీవిత ధ్యేయం – జీవిత లక్ష్యం ఏమిగా ఉండాలంటావు ?**

**నాకు తెలిసినంత వరకు మనలను ఈ విధంగా పుట్టించి పెంచి పోషించిన భగవంతుడు మన నుండి కోరేది ఏమిటి? మన కాలము, మనస్సు మాత్రమే!**

**మనస్సులో ఆలోచనలు రాకుండా సాధన చేసేందుకే కాలం ఇస్తున్నాము. ఈ సాధనకే మన లక్ష్యం పరిమితమై ఉండాలి.** ఈ లక్ష్యం దృష్టిలో పెట్టుకొని job చూసుకోవాలి. Job చేస్తూ వ్యామోహాలకు గురి అయితే నిచ్చెన మీద నుండి క్రింద పడ్డట్లే! ఎవరో బాటకావు బచ్చా మారుతి కార్లలో తిరుగుతూ చాలా turn up చేస్తున్నట్లు కనపడితే అది మంచిదనుకోవటం వ్యామోహము.

ఒక కోనేటిలో ఒక రాయి వేస్తే దాని నుండి పుట్టిన అలలు కోనేరంత వ్యాపించినట్లు మనం ఒక చోట కూర్చొని ధ్యానం చేస్తే దాని ప్రభావం విశ్వమంతా ఉంటుంది అంటారు మాష్టారు. T.V. మెకానిజాలు వివరించగల మీకు నేను ఏమి చెప్పగలను?

ఆయన సర్వ సమర్ధుడు – సర్వ ప్రేరణాధికారి. మనం ఒక్క అడుగు వేయడంలోనే మన ధర్మం ఉంది. ఆ తర్వాత వారు మనలను నడిపిస్తారు. ఆ ఒక్క అడుగు బాబా కోరినట్లు వేస్తామా! లేక MAJORITY OF MASS వేసినట్లు వేస్తామా అనేది COUNT అవుతుంది.

జీవితధ్యేయం ఏర్పరచుకొనడంలో అహంకారంతో కూడిన కర్తృత్వం ఉంటుందని తలచకూడదు. **"బాబానే మనకు సరైన లక్ష్యం (ధ్యేయం) ఏర్పరచమని హృదయ పూర్వక ప్రార్ధన" చేస్తే సరి.**

బాహ్య పరిస్థితులను మనం మలచుకోవడం ఏమిటి? నేను sub inspector పనిలో చేరి బాహ్య పరిస్థితులను ఏమి మలుస్తాను? Nature of job selection లో చూచుకో. నా మనస్సు, కాలము నీకు సమర్పించేటట్లు చేయమని బాబాను ప్రార్థిస్తే అన్నీ ఆయనే చూస్తారు.

డబ్బు నిల్వచేయడ మనేది సాధకుని స్థితి ఏ మెట్టులో ఉంది అనే దాన్ని బట్టి ఉంటుంది. లౌకికులకు ఒక సూత్రం, గృహస్థులకు ఒక సూత్రం, సన్యాసులకు ఒక సూత్రం. మను ధర్మశాస్త్రం సంపాదించి చదువు. బాబా మీద ఉండే విశ్వాసాన్ని బట్టి ఎంత దాచి పెట్టాలి అనేది ఉంటుంది. బాబానే చెపుతారు కదా? నా లాంటి వారి సలహా ఎందుకు? సర్వజ్ఞులైన సాయిని, మాస్టారిని అడగాలి.

**సదోపవాసం చేస్తున్నందుకు చాలా సంతోషం.**

శ్రీ సత్యసాయి గారిని గురించి నీ భావన correct గానే ఉంది. శ్రీ మాష్టారు కూడా అలానే చెప్పేవారు. “నేను సాయిని అనే మాట ఒక్కటి తప్పితే మిగిలిన అన్నింటిలోను వారు మనకు మార్గదర్శకులు” అనేవారు.

శ్రీ స్వామి వారి ఆశీస్సులతో,

మీ  పె. సుబ్బరామయ్య.

ఇక్కడ మిలిటరీ స్వామి స్వర్గస్తులయ్యారు. సాయినాధుని భక్తులలో మహల్సాపతి, శ్రీ వెంకయ్య స్వామి వారి భక్తులలో పోలిరెడ్డి గారు దేహత్యాగం  చేసినట్లు చేశారు. మార్చి 24వ తేది మద్రాసులో తన సొంత రూమ్ లో పదిమంది మిత్రుల ఎదుట వారు ధ్యానం చేస్తూ శరీరం వదిలారు.

**శ్రీ స్వామివారి కోసం వారు గొలగమూడిలో** ఉండేవారు. Latrine, బాత్‌రూం లేదు. ఇంటి గోడలు 4 అడుగులు ఎత్తు. **ఈ కష్టాలన్నీ సంతోషంగా భరించాడు గనుకనే వారికి ఉత్తమంగా శరీరం త్యజించే భాగ్యం కలిగింది.**

పె. సుబ్బరామయ్య.

********* సద్గురు దేవా శరణం శరణం *********

19-11-2005 న లక్ష్మక్క గారికి, సాయికి: సర్వ సమర్దుడయిన స్వామి ఉండగా భయమెందుకు.

గొలగమూడి

19-11-2005

Dear Sai ! పూజ్యలక్ష్మక్కగారు!

మీలెటర్చేరింది. అమ్మా ఆ మహనీయుని మాట జవదాటకుండా ఆచరించే ప్రయత్నం చేశాక ఇక భయానికి తావులేదు. **ఆయన మనతో ఉన్నాడు. గొలగమూడిలో మాత్రమే కాదు అనేది గట్టిగా నమ్మండి**. **ఏది నిజం మరలా మరలా చదవండి**. ఢిల్లీ, అమెరికా, కాశి దగ్గర రైల్లో చేసిన ప్రార్ధనలు మన్నిస్తూ ఉన్నాడంటే వారు ఎక్కడున్నట్లు. అరవింద్ అమ్మగారిని

రైలు ప్రమాదం నుండి తప్పించాలంటే, ఆ ఒక్క అనుభవంచాలు మనల్ని ఉద్ధరించేందుకు. సాయి ఒక పరీక్ష తప్పినా ఆ ప్రొఫెసర్ వచ్చి Admit him అన్నారంటే ఆయన కృప తెలుస్తుంది. మనం ఇంకా భయపడడం అర్ధరహితము. **నిర్మలంగా పారాయణ, నామస్మరణతో ధాన్యం ఏరి అగ్నిగుండానికి సమర్పించడం, ఎంతో సంతోషంగా చేస్తుంటే ఆ మహనీయుడు మన ప్రవర్తనకు ఎంతో సంతోషిస్తాడు కదా.** ఆయనకు నేనేమీ చేయను. అందరికీ లెటర్లో వ్రాయడం, పుస్తకాలు పంపడం, కొత్త పుస్తకాలు తయారుచేయడం. నాకు ఇబ్బందులు రావా ? అంటే వస్తుంటాయి. వాటిని లెక్కచేయను. **సర్వసమర్ధుడయిన ఆయన ఉండగా ఇంక భయమెందుకు. చక్కగా తినడం, బలం తెచ్చుకుని ఆయన సేవ చేయడం**. తినకుంటే ఆయన సేవ చేయలేము.

శ్రీస్వామివారి ఆశీస్సులతో

పెసల సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

[22-07-2005 న సాయి కి: స్వామి కరుణ - మన ప్రార్ధన లేకుండానే సర్వం జరిగిపోతుంది (part 2)]

గొలగమూడి,

22-7-2005

Dear Sai!

నిన్నటి లెటర్లో శ్రీ స్వామివారు నా ఇల్లు కట్టించిన విషయం వ్రాశాను. **అప్పుడు నేను యమతిండి తింటూ ఇద్దరు మనుషుల పని చేస్తున్నాను. కామాంధుడినై కన్ను కానని రోజులవి. ఒక్క సారైనా నా ఇల్లు కట్టే పనిలో సహాయము చేయమని నేను స్వామిని ప్రార్థించి ఎరగను. అంతా చేయ వలసింది మనమే గదా! వారేమి చేస్తారనే అహంకారము తలకెక్కిన రోజులు అవి. ఎసరు పెట్టి మనం మంట చేస్తే వంట అవుతుందనే వెధవ వేదాంతం**. బియ్యపుగింజ తయారుచేయటం మనకు చేత కాదనే విషయమే స్ఫురించని కామాందపు రోజులవి. శ్రీ సాయిమాస్టర్ నిలయం ఉండేచోట శంకుస్థాపన గుంట కొంత త్రవ్వి పూడిపించారు. నా ప్రార్థన లేకనే వాస్తు ప్లాన్ గీసి ఇచ్చారు. నా ప్రార్థన లేకనే మా మామ పునాదులకు డబ్బు ఇస్తాను అని బలవంతం చేసాడు. నా ప్రార్థన లేకనే పరంధామయ్య బేలుదారిగా వచ్చాడు. నా ప్రార్థన లేకనే బిల్డింగ్ అంతా ఒకే ఒక బండ పడి పునాదులు కట్టే పని ఖర్చు లేకుండా పోయింది. **మన ప్రార్థన లేకుండానే సర్వం జరిగిపోతుంది.అది ఆ సద్గురుమూర్తి కృప. ఇంత జరిగినా ఇలాంటివి ఒకటి రెండు కాదు వందల అనుభవాలు జరిగినా ఈ మలిన**

**మనసు నేటికైనా కుదురుగా ఉండమన్న చోట ఉంటుందా. అటు భవిష్యత్తునో లేక గతాన్నో యోచిస్తోంది. ఏమో దీన్ని ఆ సద్గురుమూర్తి ఎప్పుడు హతమార్చి కూర్చోబెడతాడో తెలియదు. తప్పక కూర్చో పెడతాడు. ఈలోగా ఇంద్రియలోలత్వం, ఆశ, సోమరితనం, జిహ్వా చాపల్యం, పరదూషణ, స్త్రీలోలత్వం అను నాలోని దొంగలను కనిపెట్టి తరిమే ప్రయత్నం చేయాలి. సిన్సియర్ ప్రయత్నం చేయాలి. శ్రద్ధ కాదు కేవలశ్రద్ధ అవసరమంటారు శ్రీ మాస్టారు గారు. శక్తినంతా వినియోగించి కృషి చేయమంటారు సాయి. లేకుంటే మానవ జన్మ పిడకలు ఏరుకునేందుకేనంటారు. అలాంటి దౌర్భాగ్యస్థితి కాకుండా వారిచ్చిన పని చేసే ప్రయత్నం సిన్సియర్గా చేసి తరిద్దాం.** అక్క గారికి నమస్కారములు.

శ్రీ స్వామివారి కృపా సదా మీకు ఉండాలని ప్రార్ధన.

పెసల సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

25-10-2005 న సాయికి: సర్వం స్వామి వారే సమకూరుస్తారు.

Golagamudi

25-10-2005

Dear Sai!

నీవు జాబు వ్రాయలేదని అనుకుంటావని వ్రాస్తున్నాను. బొత్తిగా టైం లేదు. ఈ వర్షాలు వద్దంటే కురుస్తున్నాయి. ముళ్ళు గుచ్చుకొని కాళ్లకు కట్టు. సాయిమస్టార్ నిలయములో డ్యూటీ. What do you mean by negligency of duty? అన్న శ్రీస్వామి వారి ఆజ్ఞ మనకు కూడా వర్తిస్తుంది. **వారు ఆదేశించిన దివ్యమార్గాన్ని ఆచరించి వారికి ఆనందం కలిగిస్తే సృష్టికర్తకు ఆనందం కలిగించిన వారమవుతామని నేను నమ్ముతున్నాను.** కనుక మందిరంలో పూజ పోతే ఏ బాధా లేదు. సంతోషంగా ఉండడమే మన ప్రయత్నం. **సర్వం వారే సమకూరుస్తారు**.


నీవు కూడా అలానే టెన్షన్లేకుండా వారు నడిపినట్లు పోతుండు. నాలుక మీద కన్నేసి ఉండు. **ఇంద్రియ నిగ్రహం లేనిదే స్వామికృప పొందలేము**.


శ్రీస్వామివారి ఆశీస్సులతో

పెసలసుబ్బరామయ్య


-------- సద్గురు దేవా శరణం శరణం------------


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

1 అవధూత లీల – (భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి జీవిత చరిత్ర) 40 రూ॥
2 అవధూత లీల (ఇంగ్లీషు) Avadhuta Leela in English 30 రూ॥
3 అవధూత లీల (తమిళం) Avadhuta Leela in Tamil 50 రూ॥
4 అవధూత బోధామృతం - శ్రీ స్వామివారి బోధలు 15 రూ॥
5 శ్రీ స్వామి సన్నిధి – శ్రీ స్వామి వారితో వారి సేవకుల అనుభవాలు 15 రూ॥
6 భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి (ఇంగ్లీషు, చిన్నది) Bhagavan Sri Venkayya Swami(small)5 రూ॥
7 శ్రీ వెంకయ్యస్వామి (తమిళం, చిన్నది) Sri Venkayya Swami in Tamil (Small Book) 5 రూ॥
8 గురుస్తుతి 7 రూ॥
9 చూచి నేర్చుకో 8 రూ॥
10 శ్రీ మాస్టారుగారి బోధామృతం
(నాకు తెలిసిన మాస్టారు(1,2భాగములు)-శ్రీ మాస్టారి మంచిమాట) 40 రూ॥
11 శ్రీ ధునివాలాదాదా చరిత్ర 15 రూ॥
12 శ్రీ శివనేశన్ స్వామీజీ దివ్యచరితము 12 రూ॥
13 శ్రీ బూర్లె రంగన్నబాబుగారి దివ్యచరితము 8 రూ॥
14 శ్రీమాధవదాసుగారి దివ్యచరిత్ర 4 రూ॥
15 శ్రీ పూండి స్వామి వారి దివ్యచరిత్ర 15 రూ॥
16 శ్రీ యర్ర దర్గాస్వామి వారి దివ్యచరిత్ర 5 రూ॥
17 శ్రీ నరోహా గారి జీవిత చరిత్ర 2 రూ॥
18 వార్తాలాపము 150 రూ॥
19 దైవం మానుష రూపేణ (దర్గాస్వామి చరిత్ర) 30 రూ॥
20 శ్రీ చాంవల్లిబాబా గారి దివ్యలీలలు 7 రూ॥
21 శ్రీ వెంకయ్యస్వామి ఆరతులు 5 రూ॥
22. శ్రీ శ్రీ శ్రీ నల్ల మస్తాన్‌బాబా గారి దివ్యలీలలు 4 రూ॥

## 1 రూపాయి పుస్తకములు

1. శ్రీ వెంకయ్యస్వామి పూజ
2. శ్రీ స్వామివారి భజన పాటలు
3. నమ్మలేని నిప్పు సత్యాలు
4. నమ్మినవారికి సొమ్ము - నమ్మకుంటే దుమ్ము
5. స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
6. స్మృతి రహిత ప్రసన్నాయ నమః
7. సర్వ సమర్థుడు
8. వెన్నెలపూలు – శ్రీ వెంకయ్యస్వామి దివ్యత్వం
9. దివ్యలీలలు
10. బోధ యజ్ఞాయనమః
11. ధర్మమూర్తి
12. పిలిచిన పలికే దైవం
13. శ్రీ స్వామికృప
14. మౌనబోధ
15. వాళ్ళు వుండేదాన్ని ఇక్క కదయ్యా మనసుండేది!
16. స్వామి అనుగ్రహము
17. మాష్టరుగారి సత్సంగము
18. అమృత వాక్కులు
19. మృత్యువుపై భువన విజయము
20. శ్రీ భరద్వాజగారితో భక్తుల అనుభవాలు
21. శుద్ధ చైతన్యమే తానైన పూజ్య
    శ్రీ భరద్వాజ మాష్టారు గారు
22. శ్రీ మాష్టరు చూపిన సాయి మార్గం
23. శ్రీ దర్గాస్వామి వారి చరిత్ర – 2వ భాగము
24. శివుని ఆజ్ఞ
25. శ్రీ మాయి అమ్మ
26. శ్రీ కృష్ణయ్య స్వామి దివ్య చరిత్ర